

చీనీ టన్ను రూ.32 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.32 వేలు, కనిష్టంగా రూ.14 వేల ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



రైతన్నకు విత్తన రాయితీ

రైతు వేసే ప్రతి అడుగులోనూ తోడుగా ఉన్న జగన్ సర్కార్ ఐదేళ్లలో 6.70 లక్షల క్వింటాళ్ల రాయితీ విత్తనాన్ని రైతు ముంగిళ్లలోనే అందించింది.

8లో

గరిష్ఠం/కనిష్ఠం
43.2°/21.4°

జిల్లావ్యాప్తంగా శనివారం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత కొనసాగింది. గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో గాలి వీచింది.

న్యూస్‌రీల్

సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలి



సిబ్బందికి సూచనలిస్తున్న అబ్జర్వర్ ఇమ్మాలెన్సా

తాడిమర్రి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై నిత్యం నిఘా ఉంచాలని జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఇమ్మాలెన్సా సూచించారు. శనివారం ఆయన డీఎస్పీ శ్రీనివాసులుతో కలసి తాడిమర్రి పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓటర్లను మభ్య పెట్టడానికి మద్యం, డబ్బు, ఇతర సామగ్రి అందించేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తాయని, వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. గ్రామాల్లో నిఘా ఉంచడమే కాక, తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే మండలంలోకి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్ఐ నాగస్వామిని ఆదేశించారు. ఎన్నికలు ముగిసే వరకూ ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

లేపాక్షి: మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి శనివారం జిల్లాలోని 11 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా నుంచి 4,378 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 3,465 మంది హాజరయ్యారని, 913 మంది గైర్హాజరయ్యారని గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. లేపాక్షి కేంద్రంలో 631 మంది, టేకులోడులో 481 మంది, నసనకోటలో 501 మంది, పేరూరులో 394 మంది, గుండుమలలో 269 మంది, గుడిబండలో 251 మంది, రేగాటిపల్లిలో 265 మంది, బుక్కపట్నంలో 241 మంది, రొద్దం-1లో 181 మంది, రొద్దం-2లో 138 మంది, ధర్మవరం కేంద్రంలో 113 మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు.

నేడు తాడిపత్రికి సీఎం జగన్



సంక్షేమ పథకాలతో పేదల తలరాత మార్చారు. 'నవరత్నాల'తో అందరి జీవితాల్లో వెలుగులు నింపారు. కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమాభివృద్ధిని పరుగులు పెట్టించి దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయాన్ని లిఖించారు. తన అమ్మగారి పుట్టినిల్లు అయిన అనంతపురం జిల్లాపై మమకారంతో మరింత సంక్షేమాన్ని స్థానికులకు అందించారు. నీరాజనాలు అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో భాగంగా మరోసారి జిల్లా పర్యటనకు వస్తున్న 'అనంత' మనవడిని అక్కున చేర్చుకునేందుకు జిల్లావాసులు సిద్ధమయ్యారు.





హెలిప్యాడ్ పనులను పరిశీలిస్తున్న సీఎం ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే పెద్దారెడ్డి తదితరులు, సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ దృశ్యం

- ఎన్నికల సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఘన స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు సిద్ధం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు

తాడిపత్రి అర్బన్/రూరల్: రాప్తాడు నియోజకవర్గంలో ఫిబ్రవరి 18న చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 'సిద్ధం' సభ జరిగింది. తమ అభిమాన నేతను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు లక్షలాదిమంది తరలి వచ్చారు. సరిగ్గా ఆ సభ జరిగిన 40 రోజుల్లోనే ఎన్నికల ప్రచారంలో భాగంగా మళ్లీ బస్సు యాత్రగా జిల్లాకు వచ్చిన సీఎం జగన్‌కు జనం జేజేలు పలికారు. ఈ క్రమంలోనే మరోసారి జిల్లాకు వస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధమయ్యారు.

ఎన్నికలపై దిశానిర్దేశం..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారు. తాడిపత్రి పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఆదివారం ఉదయం నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలను జరిగిన మంచిని వివరించనున్నారు. ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు.

ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే పెద్దారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పరిశీలించారు. వైఎస్సార్ సర్కిల్, టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో జరుగుతున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలిచ్చారు. ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

2 వేల మంది పోలీసులతో బందోబస్తు

సీఎం వైఎస్ జగన్ పర్యటనకు 2 వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. శనివారం మధ్యాహ్నానికే పోలీసు బలగాలు తాడి పత్రికి చేరుకున్నాయి. పట్టణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. జిల్లా ఎస్పీతో పాటు ఇద్దరు అదనపు ఎస్పీలు, 9 మంది డీఎస్పీలు, 26 మంది సీఐలు, 43 మంది ఎస్ఐలతో పాటు 2000 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు విధులకు కేటాయించారు.

బందోబస్తు విభజన

బందోబస్తును 6 సెక్టార్లుగా విభజించారు. ఒక్కో సెక్టారుకు ఇన్‌చార్జ్‌గా డీఎస్పీ ఉంటారు. ఆయన ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, నలుగురు ఎస్ఐలను ఏర్పాటు చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ దిగే హెలిప్యాడ్ వద్ద ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలు, 130 మంది పోలీసు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశారు. అనుమతి ఉన్న వీఐపీలను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు.

ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో భద్రత..

ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసులు సీఎం వైఎస్ జగన్ ప్రయాణించే బస్సు చుట్టూ వలయంలా ఏర్పడి రక్షణ కల్పించనున్నారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ డీఎస్పీ ఆశీర్వాదం శనివారం తాడిపత్రికి చేరుకుని హెలిప్యాడ్‌తో పాటు సీఎం వైఎస్ జగన్ పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు.

కాన్వాయ్ ట్రయల్ రన్ విజయవంతం

పుట్లూరు రోడ్డులోని హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ స్థలం వరకూ సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్‌ను శనివారం మధ్యాహ్నం ఎస్పీ అమిత్ బర్దర్ పర్యవేక్షణలో నిర్వహించారు. పుట్లూరు రోడ్డు మీదుగా మహాత్మాగాంధీ సర్కిల్‌కు చేరుకుని అక్కడి నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకూ, తిరిగి అక్కడి నుంచి హెలిప్యాడ్ వరకూ ట్రయల్ రన్ విజయవంతంగా సాగింది.

అప్రమత్తంగా ఉండాలి: డీఐజీ అమ్మిరెడ్డి

సీఎం వైఎస్ జగన్ సభాస్థలిని డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ అమిత్ బర్దర్‌తో కలిసి పరిశీలించారు. డీఎస్పీ గంగయ్య, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీఎం బందోబస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

సీఎం జగన్ పర్యటన సాగనుందిలా..

- ఉదయం 8.30 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గం గుండా 8.50 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
- ఉదయం 9 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విమానంలో బయలుదేరి 9.45 గంటలకు కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుంటారు.
- 10 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.30 గంటలకు తాడిపత్రిలోని హెలిప్యాడ్ స్థలానికి చేరుకుంటారు.
- 10.40 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గం గుండా బయలుదేరి 10.50కు బహిరంగ సభాస్థలికి చేరుకుంటారు.
- 11 నుంచి 11.45 గంటల వరకు సీఎం వైఎస్ జగన్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు.
- బహిరంగ సభ అనంతరం 11.50కు బయలుదేరి రోడ్డు మార్గం గుండా మధ్యాహ్నం 12 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 12.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 1.10 గంటలకు తిరుపతి జిల్లాలోని వెంకటగిరికి ముఖ్యమంత్రి చేరుకోనున్నారు.

జగన్ సంక్షేమ బాణం



'చెప్పింది చేశాం... చేసేదే చెప్తాం' అంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, కూలీలు, డ్రైవర్లు, చేనేత కార్మికులు, చిరువ్యాపారులు..ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి కలిగేలా మేనిఫెస్టోలో పథకాలు ప్రవేశపెట్టారు. గత ఐదేళ్లలో అమలు చేసిన పథకాలు కొనసాగిస్తూనే వాటి సాయం పెంచారు. అలాగే కొత్తగా మరికొన్ని ప్రవేశపెట్టారు. మొత్తంగా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారు. అందువల్లే అన్ని వర్గాలూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోకు జై కొడుతున్నాయి.

మేనిఫెస్టో అద్భుతం



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉంది. 2019 ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలు 99 శాతానికిపైగా అమలు చేశారు. ఈ ఎన్నికల్లో సైతం అమలుకు సాధ్యమైన వాటినే మేనిఫెస్టోలో పొందుపరిచారు. రైతు భరోసా, అమ్మఒడి లాంటి ప్రధానమైన పథకాలకు గతంతో పోలిస్తే ఎక్కువ మొత్తం ఇస్తామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు 2014లో తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. అందుకే 2019లో ప్రజలు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారు. ఈ సారి కూడా ఆయనకు శృంగభంగం తప్పదు.

– దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పుట్టపర్తి అభ్యర్థి

పేదలకు భరోసా కల్పించారు



జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేదలకు భరోసా కల్పించింది. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించే జగనన్న... ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారు. విద్య, వైద్యం, వ్యవసాయం, చేనేత, కూలీలు, మహిళలు...ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి మేనిఫెస్టోలో పెద్దపీట వేశారు. వైఎస్సార్ చేయూత రెట్టింపు సాయం, 'నేతన్న నేస్తం' ద్వారా ఏడాదికి రూ.24 వేల సాయం, అమ్మఒడి, రైతుభరోసా సాయం పెంపుతో ఎందరికో మేలు జరుగుతుంది. రూ.3 లక్షల దాకా మహిళలకు సున్నా వడ్డీ రుణం అద్భుతం. ఇది నిజంగా జనరంజక మేనిఫెస్టో.

-కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ ధర్మవరం అభ్యర్థి

మాట ఇస్తే చేస్తాడంతే



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా మాట ఇస్తే చేసేస్తాడు. ఇందులో ఎవరికీ ఏ అనుమానం లేదు. తాజాగా ప్రకటించిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలకూ అనుకూలంగా ఉంది. ముఖ్యంగా రాష్ట్రంలో మహిళాభ్యున్నతికి జగనన్న మరోసారి పెద్దపీట వేశారు. ఆటో, లారీడ్రైవర్లకూ ఏటా రూ. 10 వేల సాయాన్ని అందిస్తామనడం హర్షణీయం. అవ్వతాతలకు పింఛన్ పెంపు, అమ్మఒడి రూ.17 వేలకు పెంచడం, కాపు నేస్తం రూ.1.20 లక్షలు, వైఎస్సార్ చేయూతను రూ.1.50 లక్షలకు పెంచడం వల్ల ఎందరికో మేలు జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోరే మేనిఫెస్టో ఇది.

– ఉషశ్రీచరణ్, మంత్రి, వైఎస్సార్‌సీపీ పెనుకొండ అభ్యర్థి

చేయగలిగిందే చెప్పారు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణ సాధ్యమయ్యే హామీలనే మేనిఫెస్టోలో పెట్టారు. గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లో నమ్మకం కలిగించారు. ఇప్పుడు కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నారు. కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా మహిళలకు రెండింతలకుపైగా లబ్ధి చేకూరనుంది. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. సంక్షేమ రారాజు జగనన్నకు మోసకారి చంద్రన్నకు మధ్య వ్యత్యాసం గమనించాలి.

– బీఎస్ మక్బూల్ అహ్మద్, వైఎస్సార్ సీపీ కదిరి అభ్యర్థి

బడుగుల సంక్షేమానికి హామీ



మేనిఫెస్టోతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి తనదీ హామీ అని మరోసారి చాటిచెప్పారు. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా ఈ పథకాల కింద ఇచ్చే లబ్ధిని మరింత పెంచడం పేదలకు ఎంతో ఊరటనిస్తుంది. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక, చేయూత తదితర పథకాలను మరింత విస్తరించడం ఎంతో గొప్ప విషయం. మేనిఫెస్టో ఎంతో సంతృప్తికరంగా ఉంది. ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– ఈరలక్కప్ప, వైఎస్సార్ సీపీ మడకశిర అభ్యర్థి

మహిళలకు పెద్దపీట



మేనిఫెస్టోలో జగనన్న అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ వైఎస్సార్ చేయూతను రూ.1.50 లక్షలకు, అమ్మ ఒడి పథకం కింద ఇచ్చే మొత్తం రూ.17 వేలకు పెంచారు. వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు కూడా రూ.3 లక్షలకు పెంచారు. వైఎస్ జగన్ మాట ఇచ్చారంటే నెరవేరుస్తారు. ఇది ఇప్పటికే నిరూపితమైంది. ఈ మేనిఫెస్టో కూడా పక్కాగా అమలు చేస్తారని జనమే చెబుతున్నారు. ముఖ్యంగా మహిళా లోకం అంతా జగనన్నకు పెద్దఎత్తున మద్దతు తెలిపేందుకు సిద్ధమైంది.

– టీఎన్ దీపిక, వైఎస్సార్‌సీపీ హిందూపురం అభ్యర్థి

మహిళలంతా జగన్ వెంటే



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారు. పొదుపు సంఘాలకు వైఎస్సార్ ఆసరా ద్వారా సున్న వడ్డీ కింద రూ.3 లక్షల వరకూ రుణాలు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, అమ్మఒడి తదితర పథకాల లబ్ధి పెంచడం మంచి పరిణామం. మహిళ సాధికారికత కోసం నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు 50 శాతం పదవులు ఇస్తామని చెప్పడం గొప్ప విషయం. మరోసారి మహిళా లోకం అంతా జగన్ వెంటే నడుస్తాం.

– అలివేలమ్మ, సర్పంచ్, కొడవగానిపల్లి

రైతు పక్షపాతి 'జగనన్న'



రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి ఇస్తున్న మొత్తాన్ని రూ.13,500 నుంచి రూ. రూ.16,000 పెంచిన జగనన్న మరోసారి రైతు పక్షపాతి అని నిరూపించుకున్నాడు. ఇది పంట పెట్టుబడికి ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే ఏ నెలలో పంట నష్టపోతే అదే నెలలో నష్ట పరిహారం అందించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన సకలం ముంగిళ్లలోనే అందిస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ నమ్ముతున్నారు.

– దొన్నికోట సుధాకర్‌నాయుడు, బయ్యారెడ్డిపల్లి, గాండ్లపెంట మండలం

చిరువ్యాపారికి తోడు



ఇప్పటి దాకా ఏ ప్రభుత్వమూ మా చిరువ్యాపారుల గురించి పట్టించుకోలేదు. తొలిసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా సంక్షేమానికి చర్యలు తీసుకున్నారు. రూ.10 వేల వడ్డీలేని రుణం అందించి మాకెంతో మేలు చేశారు. ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచుతూ మేనిఫెస్టోలో పెట్టారు. గత టీడీపీ ప్రభుత్వం కూడా మాకు ఏదేదో చెప్పింది. కానీ ఏ ఒక్కటీ చేయలేదు. జగనన్న అలా కాదు. ఆయన మాటఇచ్చాడంటే తప్పకుండా చేస్తాడు.

-ఖాజాబీ, తోపుడుబండి వ్యాపారి, బత్తలపల్లి

మహిళాభివృద్ధికి 'చేయూత'



మహిళా అభివృద్ధి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. మేనిఫెస్టోలో అమ్మఒడి, చేయూత తదితర పథకాలకు అందించే మొత్తం పెంచడం హర్షణీయం. 45 నుంచి 60 ఏళ్ల వయస్సులోపు మహిళలకు జగనన్న ఇస్తున్న వైఎస్సార్ చేయూత మొత్తం (నాలుగేళ్లకు) రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలు చేయడం ప్రశంసనీయం. మాకోసం ఇంత చేస్తున్న జగనన్న రుణం తప్పకుండా తీర్చుకుంటాం.

-గంగాదేవి, పుల్లంపల్లి, తాడిమర్రి

జగన్ హయాంలో ప్రతి ఇంటికీ లబ్ధి



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ

- అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం
- నియోజకవర్గ అభివృద్ధికి అడిగినవన్నీ చేస్తాం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- నిరుపేద ఈరలక్కప్పను గెలపించాలని పిలుపు



హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

మడకశిర: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ఐదేళ్లు జగన్ పాలన సాగించారని, అందుకే ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఈరలక్కప్ప ఇంటి ఆవరణలో పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

చంద్రబాబు హామీలను నెరువేర్చకుండా ప్రజలను మోసం చేయగా, వైఎస్ జగన్ మేనిఫెస్టోలో చెప్పిన మేరకు ప్రతి హామీని నెరవేర్చి పేదలను ఆదుకున్నారన్నారు. అందుకే 'మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి' అని ధైర్యంగా అడగగలుగుతున్నారన్నారు. చంద్రబాబు ఈ ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో అభ్యర్థులు దొరక్క రోజుకొకరిని మార్చుకుంటూ వెళ్తున్నారన్నారు.

మడకశిర అభివృద్ధికి నాదీ హామీ..

మడకశిర అభివృద్ధికి నాదీ హామీ అని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని చెరువులన్నీ కృష్ణా జలాలతో నింపుతామన్నారు. రొళ్లలో రిజర్వాయర్ నిర్మాణానికీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచివాడు, నిరుపేద, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించే ఈరలక్కప్పను 25 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు కూడా కష్టపడి పని చేయాలని కోరారు. అంతకుముందు మంత్రి మారుతినగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

రఘువీరారెడ్డి మాటలు నమ్మొద్దు..

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పెద్దమాయగాడని, అతని మాటలు నమ్మొద్దన్నారు. మాసిన గడ్డంతో ఓట్లు అడగడానికి వస్తున్న ఆయన్ను నమ్మి మోసపోవద్దని కోరారు. నిరుపేద కూలీ ఈరలక్కప్పకు టికెట్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దని, నాయకులు, కార్యకర్తలు కష్ట పడి పని చేసి ఈరలక్కప్ప, శాంతమ్మలను గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడారు.

అతను దోచుకునే రాజు..

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ... టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజుపై తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. స్థానికేతరుడైన ఎంఎస్ రాజు దోచుకునే వ్యక్తి అని విమర్శించారు. ఆయనపై 54 కేసులు ఉన్నాయని, అతను కోర్టుల చుట్టూ తిరగడానికే సమయం ఉండదని, ఇక ప్రజలకు ఏం సేవ చేస్తారన్నారు. ఒక దళితుడికి అన్యాయం చేసి టికెట్ తెచ్చుకున్న వ్యక్తి అని విమర్శించారు. చంద్రబాబు కూడా మోసకారి అని ధ్వజ మెత్తారు. పేదవాడినైన తనను గెలిపించి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అందరం కలిసి వైఎస్ జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎన్నికల పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎన్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, వాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతరాజు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మండల, జేసీఎస్ కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RDT-CET
RDT-CET లో 100 కు పైగా SEAT లు సాధించిన సంస్థ
తేజ
రఘువీర టవర్స్, అనంతపురము
9948567527, 9490859421
హాస్టల్ కలదు

క్లుప్తంగా

ఆత్మహత్యాయత్నాన్ని నిలువరించిన పోలీసులు

లేపాక్షి: ఆత్మహత్యకు యత్నిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. లేపాక్షి గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి తాగుడుకు బానిసై రోజూ కుటుంబ సభ్యులతో గొడవపడుతుండేవాడు. శనివారం ఉదయం భార్యాభర్తల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. జీవితం మీద విరక్తి చెందిన సుధాకర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకుందామని సమీపంలోని చెరువు వద్దకు చేరుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ తన సిబ్బందితో వెంటనే స్పందించి అతడి కోసం రంగంలోకి దిగారు. సప్పలమ్మ దేవాలయం సమీపంలో సుధాకర్‌రెడ్డిని పట్టుకుని ప్రాణాలు కాపాడారు. అనంతరం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై స్పందించిన ఎస్పీ మాధవరెడ్డి ఎస్‌ఐ, పోలీసు సిబ్బందిని అభినందించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

కదిరి అర్బన్: గంగన్నగారిపల్లికి చెందిన ఎల్.మోహన్ శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. రోడ్డు పక్కన విగత జీవిగా పడి ఉండడాన్ని స్థానికులు గమనించి కదిరి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మోహన్ మృతిపై అనుమానం ఉందని తల్లి కాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

తనకల్లు: ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తామని చెబుతున్న బీజేపీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మైనార్టీ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు షాకీర్‌ఖాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింల వెనకబాటుతనాన్ని గుర్తించి విద్య, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికల సమయం కావడంతో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బీజేపీ నాయకులు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామనడం దారుణమని పేర్కొన్నారు. ముస్లింల రిజర్వేషన్ల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

రైతన్నకు 'విత్తన' రాయితీ

- 40 నుంచి 50 శాతం రాయితీతో వేరుశనగ, పప్పుశనగ, కంది విత్తనాలు
- ఖరీఫ్, రబీకి ముందే పంపిణీ చేయడంతో సకాలంలో పంటల సాగు
- ఊరు దాటి వెళ్లకుండా ఆర్‌బీకే వేదికగా అందిస్తుండటంతో రైతు హ్యాపీ
- టీడీపీ హయాంలో రాయితీ తగ్గింపు, అస్తవ్యస్త పంపిణీతో రైతు ఇక్కట్లు
- వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.375 కోట్ల రాయితీ



విత్తన వేరుశనగ లారీ, (ఇన్‌సెట్) విత్తన వేరుశనగ



విత్తన పప్పుశెనగ



విత్తన కందులు

అనంతపురం అగ్రికల్చర్: రైతుకు ఏ కష్టం రాకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టింది. 2019లో అధికారం చేపట్టగానే రైతు సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఆర్‌బీకే వ్యవస్థకు శ్రీకారం చుట్టి అన్నదాత ముంగిటకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో ఖరీఫ్, రబీలో విత్తనం కోసం అగచాట్లు పడుతూ గ్రామం దాటి వెళ్లకుండా ఊరిలోనే ఆర్‌బీకే వేదికగా సకాలంలో రాయితీ విత్తనాల పంపిణీ చేపట్టారు. 40 నుంచి 50 శాతం వరకు రాయితీ వర్తింపజేసి వేరుశనగ, పప్పుశనగ, కందులు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు తదితర అన్నింటికీ గత ఐదేళ్లలో ఉమ్మడి జిల్లా పరిధిలో 10.19 లక్షల మంది రైతులకు రూ.375 కోట్ల మేర సబ్సిడీని ప్రభుత్వం అందజేసింది. 9.03 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలు అందజేసింది. ఇందులో అనంతపురం జిల్లాలో 8.07 లక్షల మంది రైతులకు 6.70 లక్షల క్వింటాళ్లకు రూ.288.62 కోట్ల రాయితీని వర్తింపజేశారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడిన ఈ రెండేళ్లలో 2.12 లక్షల మంది రైతులకు 2.33 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.96 కోట్ల సబ్సిడీ భరించింది. సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడంతో లక్షల ఎకరాల్లో ఖరీఫ్, రబీ సాఫీగా సాగవుతోంది.

అనంతపురం జిల్లాలో విత్తన రాయితీలు ఇలా..

సంవత్సరం	విత్తన పంపిణీ	రైతుల సంఖ్య	ప్రభుత్వం అందజేసిన రాయితీ
2019-20	1,64,503 క్వింటాళ్లు	1,46,884 మంది	రూ.48.83 కోట్లు
2020-21	1,66,260 క్వింటాళ్లు	1,98,476 మంది	రూ.51.31 కోట్లు
2021-22	1,31,579 క్వింటాళ్లు	1,58,003 మంది	రూ.49.10 కోట్లు
2022-23	98,203 క్వింటాళ్లు	1,54,480 మంది	రూ.31.40 కోట్లు
2023-24	1,09,943 క్వింటాళ్లు	1,49,499 మంది	రూ.47.98 కోట్లు
మొత్తం	6,70,488 క్వింటాళ్లు	8,07,342 మంది	రూ.288.62 కోట్లు

టీడీపీ హయాంలో ఇక్కట్లు..

చంద్రబాబు హయాంలో విత్తనం కావాలంటే పెద్ద పోరాటం చేయాల్సిన పరిస్థితి. మారుమూల గ్రామాల నుంచి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎర్రటి ఎండలో బారులు తీరితే కాని మూడు బస్తాల విత్తనాలు కూడా దక్కలేదు. ఒక్కోసారి మరుసటి రోజు ఇంటిల్లిపాదీ పంపిణీ కేంద్రానికి చేరుకుని పడిగాపులు కాశారు. ఇంకొన్ని సార్లు పంపిణీ కేంద్రాల వద్దకు రాత్రిళ్లు చేరుకుని అక్కడ చెప్పులు, టవళ్లు క్యూలైన్లలో ఉంచి ఎదురుచూశారు. ఎంతో శ్రమతో డబ్బు ఖర్చుపెట్టుకుని తీసుకున్న విత్తనాల్లో అత్యధికంగా పుచ్చులు, నాసులు, కల్తీ సరుకుతో రైతులకు నష్టాలు తప్పలేదు. వేరుశనగ, పప్పుశనగ విత్తనాలతో పాటు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ అనగానే అటు అధికారులకు ఇటు రైతులకు గుండెల్లో గుబులు పుట్టేదే. ఇంతటి దయనీయ పరిస్థితి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కనిపించలేదు. ఉన్న ఊళ్లోనే ఆర్‌బీకేల్లో సాఫీగా అవసరమైన విత్తనాన్ని అందుకుంటున్నారు.

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో విత్తన పంపిణీ

- 2.12 లక్షల మంది రైతులకు అన్ని రకాల విత్తనాలు కలిపి 2.33 లక్షల క్వింటాళ్ల మేర పంపిణీ చేశారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.96 కోట్ల సబ్సిడీ భరించింది.
- మొత్తమ్మీద ఉమ్మడి జిల్లా పరిధిలో గత ఐదేళ్లలో 10.19 లక్షల మంది రైతులకు రూ.375 కోట్ల సబ్సిడీతో 9.03 లక్షల క్వింటాళ్ల మేర వివిధ రకాల విత్తనాలు అందించారు.

టీడీపీ ప్రచారంలో ఎండీయూ ఆపరేటర్



టీడీపీ ప్రచారంలో పాల్గొని పూలు చల్లుతున్న ఎండీయూ ఆపరేటర్ సాయికుమార్

తలుపుల: కుర్లి గ్రామంలో శనివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుర్లి, బట్రేపల్లి, లక్కసముద్రం పంచాయతీలకు చెందిన ఎండీయూ ఆపరేటర్ సాయికుమార్ ప్రచారంలో పాల్గొన్నారు. ఏకంగా అభ్యర్థికి పూల బాట పరుస్తూ టీడీపీ సేవలో తరించారు.

సెల్ టవర్ ఎక్కి హల్‌చల్



టవర్ ఎక్కిన యువకుడు

ముదిగుబ్బ: మలకవేమల క్రాస్‌లో నాగరాజు నాయక్ అనే వ్యక్తి శనివారం సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. పక్కింటి వారితో గొడవ జరిగిన నేపథ్యంలో వారు పోలీసులకు ఎక్కడ ఫిర్యాదు చేస్తారోనని భయపడి సెల్ టవర్ ఎక్కాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నాగరాజు నాయక్‌ను కిందకు దించారు. తరువాత కౌన్సెలింగ్ ఇచ్చి అక్కడి నుంచి పంపించి వేశారు.

వైభవంగా జ్యోతి మహోత్సవం



జ్యోతి మహోత్సవానికి హాజరైన భక్తులు



చౌడేశ్వరీ దేవి విగ్రహం ఊరేగింపు

అమడగూరు : చల్లని తల్లి చౌడేశ్వరమ్మ.. మమ్మల్ని చల్లగ చూడమ్మా అంటూ భక్తజనం వేడుకున్నారు. మండల కేంద్రం అమడగూరులో చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రత్యేకత కలిగిన జ్యోతి మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎప్పటిలాగానే కొత్తపల్లికి చెందిన ఆలయ ధర్మకర్త పాట్టా పురుషోత్తమరెడ్డి కుటుంబ సభ్యులు ఈ జ్యోతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల అంతా శుభమే జరుగుతుందని భక్తుల నమ్మకం. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారి ప్రతిమను పూలపల్లకీలో కొలువుదీర్చి ఆలయం నుంచి రాత్రి 9.30 గంటలకు బయల్దేరి గ్రామ నడిబొడ్డున ఉన్న ఉట్టి దగ్గరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం కొబ్బరికాయలు సమర్పించారు. ఉట్టి దగ్గర నుంచి తిరిగి ఆలయానికి చేరుకునే సమయంలో మొదటి జ్యోతి ప్రజ్వలనగావించారు. చౌడేశ్వరీమాత నామస్మరణతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. అనంతరం కోలాటాలు, భజనలు, హరికథ తదితర ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ మగ్బూల్‌బాషా, మరో ఇద్దరు ఎస్‌ఐలు, 55 మంది పోలీసులు బందోబస్తు చేపట్టారు. చీకిరేవులపల్లి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ కవితా శివశంకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాట్టా ఉమాదేవి, మల్లికార్జునరెడ్డి, జయదేవరెడ్డి, పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్: రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని గుర్తించి రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ నేరి కామేశ్వరరావు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా బ్రాహ్మణ సంఘం నాయకులు కర్నూలు నుంచి శ్రీకాకుళం వరకు చేపట్టిన ప్రచార యాత్ర శనివారం పుట్టపర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులతో కలిసి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ నేరి కామేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రాహ్మణులను గుర్తించి వారి సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఆయన బాటలోనే తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి మరింత ముందుకు అడుగేసి బ్రాహ్మణులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించారన్నారు. జీఓ 76 ద్వారా అర్చకులకు జీతాలు పెంచి రిటైర్మెంట్ లేకుండా ఓపిక ఉన్నంత వరకు సేవ చేసుకునే అవకాశం కల్పించారన్నారు. అర్చకులకు ఉచిత వైద్యం అందించి సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో కూడా బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని చెప్పడం హర్షణీయమన్నారు. టీడీపీ హయాంలో బ్రాహ్మణులను ఎదగనీయకుండా అణగదొక్కారన్నారు. అలాంటి టీడీపీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బ్రాహ్మణులంతా ఏకతాటిపైకి వచ్చి ఆత్మవిశ్వాసంతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని, హిందూపురం ఎంపీగా శాంతమ్మను గెలిపించి జగన్‌ను రెండోసారి సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ప్రభుత్వ సలహాదారులు శ్రీకాంత్, వెల్ఫేర్ కార్పొరేషన్ పీఆర్‌ఓ సుబ్రమణ్యం, డైరెక్టర్లు ప్రసాద్, అంజిబాబు, నాయకులు ప్రభాకర్‌రావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

SPOKEN / GRAMMAR

■ Summer Special for 5th to Degree students. Fee only: 2,500/-. Classes Starts from: 1st May 2024. # Sai Institute, #14/402, Kamalanagar, Anantapur. 90597 23829. [A-784626]

ఉచిత పాలిటెక్నిక్ విద్య

■ 10th పాస్ + పాలీసెట్ లో క్వాలిఫైడ్ ర్యాంకు స్టూడెంట్స్ కి పాలిటెక్నిక్ కోర్సు నందు ఫ్రీ ఎడ్యుకేషన్, కాలేజీలో హాస్టల్ వసతి కలదు. క్వాలిఫై కాని స్టూడెంట్స్‌కి ఓన్లీ హాస్టల్ ఫీజు. సంప్ర : జి. మురళీ, సెల్ : 9030651651. [A-1971]

COACHING CENTRE

■ SA - English Offline Batch (AP-DSC) English Classes by JAN Sir. 40 days. JAN's Academy, Nalgonda. For Details Contact : 70139 43445 (నూతన బ్యాచ్ ప్రారంభం) [NA-11690]

REAL ESTATE

WANTED LAND

■ Plots / Houses / Apartments / Commercial Complex / Farm Land / Lay out Development కొరకు ల్యాండ్ కావలెను . Cell: 7997774369. [A-1229]

గోడౌన్ బాడుగకు

■ అనంతపురము, 3వ రోడ్డు, జి.ఆర్. ఫంక్షన్ హాల్ దగ్గర, గ్రౌండ్ ఫ్లోర్ 4 రూములు గల ఇల్లు 50x11 సైజు గోడౌన్‌కు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 9490032989. [A-337]

HOUSE FOR SALE

■ House for Sale రామ్‌నగర్ రిజిష్టర్ ఆఫీస్ దగ్గర ఉత్తరం ఫేస్‌గల ఇల్లు అమ్మకానికి కలదు. కొలతలు 23X95 అడుగులు (5 Cents), ATP. Ph: 7013455889. [C-800203]

PLOTS FOR SALE

■ రాప్తాడు, బెంగళూరు హైవే AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ PLEASANT VALLEY లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1975]

■ అనంతపురము, ఆలమూరు AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ GMR కాలనీలో కొత్త విల్లా ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి : 9121510333, 9392183377, 9281024684. [A-1974]

■ A.P. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ హంపాపురం ప్రక్కన NH44 వద్ద AHUDA ఆమోదిత లేఅవుట్ మహతిగ్రూప్ హైవే కౌంటీలో కొత్త ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1976]

SERVICES

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710 [G-1468]

WANTED

■ Amazon wanted delivery boys only. Job location @ Hindupur. Attractive salary. Qual: 10th to Intermediate. Cell : 7093614662. [A-1972]

■ WANTED: Jr. Assistant (Male only) (Part / Full time). Qualification: Any Degree (Except Arts). To assist in IIT Coaching Centre in Anantapur. Ph: 9493736004. [A-1977]

■ ATP Office లో work చేయుటకు టెలికాలర్స్ & Office Asst's కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర Ph: 6281308861. [C-800213]

■ ధర్మవరంలో గల ప్రముఖ క్లినిక్ నందు పనిచేయుటకు ANM/GNM Staff Nurses కావలెను. Freshers కి Importence ఇవ్వబడును. సంప్ర Ph: 7702123126, 9885985277. [C-800214]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573633520. [M-1233973]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185052]

■ Req.Field Marketing Executive for our Pumps and Plumbing Distribution Business. Adilakshmi Enterprises. Ph. 8978855322. [HA-00625]

■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737 [HA-1106]

■ హైదరాబాద్‌లో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడికి ఇంటి పనిచేయడానికి ఏ బాదరా బంది లేని 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ కావలెను. Ph: 6309331047 [HA-14258]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. Ph: 9640400073 / 9160900024 [HA-78]

■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన ఫుడ్ బిజినెస్ కొరకు ఫ్రాంచైజ్ మరియు ఇన్వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. Ph: 8500854710 [H-799745]

■ నర్సులు కావలెను. అనంతపురము, సాయినగర్ నందు త్వరలో ప్రారంభించబోవు క్లినిక్ ANM / GNM పాసైనవారు కావలెను. సంప్ర : 6281267589 [A-1169]

■ అనంతపురం జిల్లా గార్లదిన్నెలో ఉన్న ఎడ్యుకేషనల్ సర్వీస్ Officeలో టెలికాలర్స్‌గా Work చేయడానికి Females కావలెను. సెల్ : 8977502169. [A-3208]

■ అనంతపురము టౌన్ + పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Male) & స్వీపర్ (స్త్రీలు) కావలెను. (ఉ. 10 నుండి సా. 6 గం॥ మధ్య ఫోన్ చేయండి). సెల్ : 9381838140. [A-1968]

■ Wanted Male Accountant Any Degree Pass/Fail MS Office Must 2 wheeler preferable. 9441033340. mvvkumar1967@gmail.com [G-8358]

■ ఎం.జి. బ్రదర్స్ కియాలో (అనంతపురం / కర్నూలు) సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేయుటకు కావలెను. కనీసం డిగ్రీ చదివి ఉండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు సంప్ర: 8333929186. [A-1961]

■ సేల్స్ రెప్రెజెంటేటివ్స్ (పురుషులు మాత్రమే) కావలెను. స్థానికులై ఉండవలెను. Q: ఇంటర్ / డిగ్రీ. వయస్సు : 30 సం॥ పైన. అడ్రస్ : ఇలాహి ఏజెన్సీస్, రైల్వే స్టేషన్ రోడ్డు, R.C నగర్, అనంతపురము. సెల్ : 9848604533 [A-1969]

■ అనంతపురం పట్టణంలోని NRI విద్యాసంస్థలలో పని చేయుటకు టెలికాలర్లు, రిసెప్షనిస్ట్, అన్ని సబ్జెక్టుల టీచర్లు, సీనియర్ & జూనియర్ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, వార్డెన్లు, వంటవాళ్లు, పనివాళ్ళు కావలెను. సెల్ : 9494472722 [A-1230]

■ ప్రముఖ GNR TRADERS నందు కిరాణా సరుకులు డెలివరీ చేయటకు బాయ్స్ కావలెను. జీతం : 12,000. అనంతపురము లోకల్ వారికి మాత్రమే. సంప్ర : 8143066551, 7981187143. [A-1973]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ BELL INFRA ప్రాజెక్ట్ కొరకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ సిబ్బంది కావలెను. టీమ్ తో సహా వచ్చిన వారికి & హౌసింగ్ ప్రాజెక్ట్ నందు మార్కెటింగ్ చేయువారికి ప్రాధాన్యత. ప్రతి ఒక్క మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌కు ఖచ్చితమైన జీతం. ప్రారంభ వేతనం : 12,000 to 15,000. సంప్ర : 9989452444. [A-1967]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అలరించిన జానపద నృత్య ప్రదర్శన



జానపద నృత్య ప్రదర్శన

ప్రశాంతి నిలయం: గోవా సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ చిన్నారులు ప్రదర్శించిన జానపద నృత్యం అలరించింది. పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి విచ్చేసిన గోవా భక్తులు శనివారం సాయంత్రం సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి చెంత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గోవాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలవికాస్ చిన్నారులు సత్యసాయి బోధనలను వివరిస్తూ చక్కటి జానపద నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

భక్తులతో కిటకిటలాడిన నృసింహాలయం



భక్తులతో కిక్కిరిసిన శ్రీఖాద్రీ ఆలయం

కదిరి టౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎంపీ అభ్యర్థికి తప్పిన ప్రమాదం



దెబ్బతిన్న బీకే కారు ముందు భాగం

చెన్నేకొత్తపల్లి: టీడీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథికి ప్రమాదం తప్పింది. ఎన్నికల ప్రచారం నిమిత్తం పార్థసారథి శనివారం కారులో అనంతపురం నుండి మడకశిరకు వెళ్తున్నారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనం చెన్నేకొత్తపల్లి మండలం యర్రంపల్లి వద్ద కాన్వాయిలో ముందు వెళ్తున్న ఐచర్ వాహనాన్ని ఢీకొంది. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న బీకే పార్థసారథి సురక్షితంగా బయట పడ్డాడు. వెంటనే ఎస్కార్ట్ వాహనంలో ఆయన అక్కడి నుంచి వెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

కదిరిటౌన్/తనకల్లు: ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. శనివారం ఆయన సబ్ డివిజన్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా కదిరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నిజాం కాలనీ, కుటాగుళ్ల, మారిశెట్టిపల్లి, నల్లచెరువు, తనకల్లు మండలం కొక్కంటి, డి.చెక్కవారిపల్లి, బాల సముద్రం, సదులు, కొర్తికోట, ఎన్‌పీ కుంట మండలం మర్రికొమ్మదిన్నె, జవకల, కొత్తపల్లి, తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి, తదితర సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రజలనుద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. పోలింగ్ రోజు హింసకు, అల్లర్లకు పాల్పడితే సహించేది లేదని, కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కదిరి డీఎస్పీ శ్రీలత, సీఐలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు మోహన్, ఎస్‌ఐలు ధరణిబాబు, లింగన్న, శ్రీధర్ పాల్గొన్నారు.

సూర్యప్రతాపం.. స్కూటీ దగ్ధం



మంటల్లో కాలిపోయిన ద్విచక్రవాహనం

ధర్మవరం: సూర్యప్రతాపంతో జిల్లా వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండకు తోడు వేడిగాలులు వీస్తుండటంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండవేడిమికి ఆరుబయట ఉంచిన వస్తువులూ, ద్విచక్రవాహనాలు, కార్లు దెబ్బతింటున్నాయి. ఈ క్రమంలో శనివారం ధర్మవరం మదీన మసీదు వద్ద నిలిపి ఉంచిన (ఏపీ02ఏబీ1168) స్కూటీ దగ్ధమైంది. ఎండ వేడిమికి స్కూటీ నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. క్షణాల వ్యవధిలోనే స్కూటీ మంటల్లో కాలి బూడిదైంది.

ఖర్చు బిల్లులతో సహా చూపాల్సిందే

- అసెంబ్లీకి రూ.40 లక్షలు, పార్లమెంట్‌కు రూ.95 లక్షలు
- ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్



సమీక్షిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్

పుట్టపర్తి అర్బన్: ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడే అభ్యర్థులు ఖర్చు చేయాలని, ఎన్నికల వ్యయానికి సంబంధించిన ప్రతిదానికీ బిల్లులు ఉండాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల వ్యయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయడకూడదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక ఖాతాను తెరవాలని, ఎన్నికల ఖర్చు అంతా ఆ ఖాతా నుంచే చేయాలన్నారు. ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి మూడు రోజుల్లోపు ఖర్చుల వివరాలను ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. లేకపోతే సదరు అభ్యర్థిని మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థి రూ.10 వేలకు మించి నగదు రూపంలో విరాళం /రుణం స్వీకరించరాదన్నారు. మే 1వ తేదీ నుంచి 10 తేదీల్లో అభ్యర్థులు ఖాతాలను పరిశీలిస్తామన్నారు. రాజకీయ ప్రతినిధులకు ఎలాంటి సందేహాలున్నా 9059988885 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ కొండయ్య, నోడల్ అధికారి వెంకటాచలపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య గొప్పతనం కాపాడాలి

అబ్జర్వర్లు అన్బుకుమార్, రామచంద్ర తివారీ



మాట్లాడుతున్న జనరల్ అబ్జర్వర్లు అన్బుకుమార్, రామచంద్ర తివారీ, కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: ప్రజాస్వామ్య గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని జిల్లా ఎన్నికల అబ్జర్వర్లు అన్బుకుమార్, రామచంద్ర తివారీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ వీసీ హాలులో 'ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదులు'పై కలెక్టర్ అరుణ్‌బాబు, డీఆర్‌ఓ కొండయ్యతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలన్న ఎజెండాతో ముందుకు సాగాలన్నారు. ప్రజాస్వామ్య గొప్పతనం కాపాడడం ద్వారా రాజ్యాంగానికి వన్నె తేవాలన్నారు. అధికారులు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. రోజూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్ హాలులో నేరుగా రాజకీయ పార్టీల అభ్యర్థులు కలవ వచ్చన్నారు. మడకశిర, పుట్టపర్తి, కదిరి, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన వారు ఉదయం 12 గంటల్లోపు నేరుగా లేదా 98492 88783 నంబర్‌లో సంప్రదించవచ్చని రామచంద్ర తివారీ పేర్కొన్నారు. రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం నియోజకవర్గాల్లో ఎన్నికల నియమావళి ఉల్లంఘన, శాంతి భద్రతలు పరిరక్షణపై ఏ విషయమైనా తనకు ఫిర్యాదు చేయవచ్చని అబ్జర్వర్ అన్బుకుమార్ సూచించారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరపడానికి అన్ని చర్యలూ చేపట్టామన్నారు. అనంతరం అబ్జర్వర్లు ఎంసీఎంసీ కమిటీ రూం, కంట్రోల రూంలను పరిశీలించారు. కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్లు సుబ్బారావు, వెంకటరమణ, చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణయ్య, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్

హిందూపురం: డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన ఏపీ పాలిసెట్ ప్రశాంతంగా జరిగినట్లు సెట్ కన్వీనర్, హిందూపురం మహిళా పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.హరీష్‌బాబు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన 5 కేంద్రాల్లో 2,132 మంది పరీక్ష రాశారన్నారు. ఇందులో మహిళా అభ్యర్థులు 826 మంది, పురుషులు 1,079 మంది ఉన్నారన్నారు. పరీక్ష కేంద్రాలను సెంట్రల్ అబ్జర్వర్ లక్ష్మీపతి, ప్రసాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీ చేసినట్లు వెల్లడించారు.

క్లుప్తంగా

మంచి చేసిన జగనన్నకు అండగా నిలవండి



వెంకటరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుకొండ: మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను కోరారు. పెనుకొండ మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డిపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేసులు, తిమ్మాపురంలో కౌన్సిలర్ శేషాద్రి ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమాభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, సుధాకరరెడ్డి, శేషాద్రి, రామాంజినేయులు, ముఖ్యనాయకులు జయశంకరరెడ్డి, గోపాల్, బోయబాబు, యాసిన్, వెంకటేష్, సిక్బతుల్లా, నేమతుల్లా, రిటైర్డ్ ఎంపీడీఓ నారాయణస్వామి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల పాలిట దేవుడు జగన్



గతంలో టీడీపీ ప్రభుత్వం చేనేత తల సంక్షేమాన్ని విస్మరించింది. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఏటా రూ.24 వేలు ఆర్థికసాయం అందజేశారు. మరుగునపడ్డ చేతి మగ్గాలకు జీవం పోశారు. తాజా ఇచ్చిన ఎన్నికల హామీలో నేతన్న నేస్తం కొనసాగిస్తానని చెప్పారు. జగనన్నపై మాకు నమ్మకం ఉంది. కాబట్టి ఎన్నికల్లో మేము అండగా నిలుస్తాం.

– సాదరి శ్రీనివాసులు, సోమందేపల్లి

అన్ని వర్గాలకూ న్యాయం



వైఎస్సార్‌సీపీ ప్రకటించిన మేనిఫెస్టో–2024 అన్ని వర్గాల అభ్యున్నతికీ ఉపయోగపడేలా ఉంది. ప్రధానంగా కార్మికులు, కర్షకులు, మహిళలు, వృద్ధులు, రైతులు, డ్రైవర్లు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా మేనిఫెస్టో ప్రకటించారు. మాట ఇచ్చారంటే జగనన్న కచ్చితంగా నెరవేరుస్తారు. గత ఐదేళ్లలో 99 శాతం హామీలను నెరవేర్చిన విషయం అంతా గుర్తుంచుకోవాలి.

– రియాజ్, కార్పెంటర్, పెనుకొండ

రైతులకు ఎంతో ఊరట



గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా రూ.13,500 ఇచ్చారు. ఇప్పుడు రైతు భరోసా రూ.16 వేలకు పెంచుతామని మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షణీయం. పంట పెట్టుబడికి మాలాంటి రైతులకు ఇబ్బంది లేకుండా ఇది ఎంతగానో ఊతమిస్తోంది. ముఖ్యమంత్రికి రైతులు అండగా ఉంటాం.

– నారాయణ, రైతు, రొద్దం

రైతు పక్షపాతి జగన్



ప్రతి ఏడు రైతు భరోసా పథకం ద్వారా మా కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏటా రూ.13,500 అందుతోంది. తాజాగా వైఎస్సార్‌సీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో రైతు భరోసాను రూ.16 వేల పెంచారు. రైతు పక్షపాతి అని ఆయన మరోసారి నిరూపించుకున్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాం.

– రామాంజినప్పు, రైతు, అదదాకులపల్లి

అన్ని వర్గాలకూ ప్రాధాన్యం

- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల హర్షం
- జగనన్న మాట ఇస్తే చేస్తాడని కొనియాడుతున్న వైనం

వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా మాట ఇస్తే కచ్చితంగా చేసి చూపుతారని, తాజాగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలకూ న్యాయం చేసేలా ఉందంటున్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, కర్షకులు, కార్మికులు, మహిళలు ఇలా అందరికీ భరోసా ఇచ్చేలా హామీలు ఇచ్చారని కొనియాడుతున్నారు. – సాక్షిబృందం

నాయీ బ్రాహ్మణులకు గౌరవం దక్కింది



మంగళి వంటి అభ్యంతకర పదాలు నిషేధిస్తూ జీ.ఓ.తెచ్చి గౌరవం కల్పించారు. ప్రతి ఏడాది సెలూన్ షాప్ ఉన్న వారికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేస్తున్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గుర్తించారు. వివక్షత లేకుండా ఆలయ పాలక మండలిలో అవకాశం కల్పించారు. పథకాలన్నీ మళ్లీ కొనసాగిస్తామనడం హర్షణీయం.

– అరవింద్, సోమందేపల్లి

అమ్మఒడి సాయాన్ని పెంచడం హర్షణీయం



విద్యాలో వ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే. ప్రతి యేడు అమ్మఒడి పథకం ద్వారా మాకు లబ్ధి చేకూరుతోంది. అమ్మఒడి పథకం ఎందరో తల్లులకు ఉపయోగకరంగా మారింది. తాజాగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో అమ్మఒడి సాయాన్ని రూ.17 వేలకు పెంచుతామని చెప్పడం హర్షణీయం.

– కళ్యాణిబాయి, మక్కాజిపల్లి తండా, పెనుకొండ మండలం

జగనన్నకు అండగా ఉంటాం



జగనన్న గత ఎన్నికల హామీ మేరకు వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా రుణాలు మాఫీ చేశారు. దీంతో డ్వాక్రా సంఘాలన్నీ ప్రగతి పథంలో నడుస్తున్నాయి. ప్రస్తుత మేనిఫెస్టోలో రూ.3 లక్షల దాకా సున్నా వడ్డీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. జగనన్న హామీ ఇచ్చారంటే ఖచ్చితంగా అమలు చేస్తారు. సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలడబడతాం. మహిళలకు అన్ని విధాలా జగనన్న భరోసా కల్పిస్తుండటం హర్షణీయం.

– లక్ష్మీదేవి, డ్వాక్రా మహిళ, బ్రాహ్మణపల్లి

శ్రీధర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట కిషన్ రెడ్డి

ఓడీచెరువు: కొండకమర్ల పంచాయతీలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించింది ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అని, ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన నాయనకోట, ఎద్దులవారిపల్లి,పోలేవాండ్ల కొత్తపల్లి, మారుతీతండా, శేషయ్యగారిపల్లి, ఓబుళరెడ్డిపల్లిలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కొండకమర్ల పంచాయతీలోని చెరువుమునెప్పపల్లి రోడ్డు, పోలేవాండ్లకొత్తపల్లి రోడ్డు, అంతర్గత రహదారులు, జలజీవన్ మిషన్, రెండు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, నాడు–నేడు కింద కొండకమర్ల ఉన్నత పాఠశాల అభివృద్ధి చేశారన్నారు. కొండకమర్లకు దగ్గరలో వెళుతున్న ఎక్స్‌ప్రెస్ హైవేతో భూముల ధరలకు విలువ పెరిగిందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎంపీ బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి , జేసీఎస్ కన్వీనర్ ఆనందరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, కొండకమర్ల సర్పంచు తండ్రి రమణ, చింతమానిపల్లి సర్పంచు జగన్ మోహన్‌చౌదరి, సీనియర్ నాయకులు నాగప్ప, వెంకటనారాయణ, మధుసూదన్‌రెడ్డి, నిస్సార్, కోనపల్లి లక్ష్మినారాయణరెడ్డి, భాస్కర రెడ్డి లక్ష్మీపతి, యల్లేశ్వర పాల్గొన్నారు.

తప్పుల తడకగా సవిత నామినేషన్ పత్రాలు



సమావేశంలో పాల్గొన్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

- రెండు కేసులను అందులో కనబరచలేదు
- దానిపై హైకోర్టులో కేసు వేస్తా
- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న మంత్రి ఉషశ్రీచరణ్

పెనుకొండ: 'టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత నామినేషన్ పత్రాలు తప్పుల తడకగా ఉన్నాయి. తనపై నమోదైన రెండు కేసులను ఆమె కనబరచలేదు. దీనిపై హైకోర్టులో కేసు వేస్తాను. అవసరమైతే సుప్రీం కోర్టుకు అయినా వెళ్తాను' అని మంత్రి , వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి బూత్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం మంత్రి నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో ప్రజా రంజకంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి బూత్‌లో ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించేలా చూడాలని పార్టీ శ్రేణులను కోరారు. ప్రధానంగా గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని ఆ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఆచరణకు నోచుకోని హామీలిచ్చే పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎవరు కూడా అధైర్యపడవద్దన్నారు. తాను ఎమ్మెల్యే అయితే ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, ముఖ్య కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానన్నారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణుల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్నా వాటిని సరిదిద్దుకుని స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. అవసరమైతే తాను జోక్యం చేసుకుని వారి మధ్య స్నేహపూర్వక వైఖరిని పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఫోన్లు చేసి తనకు మద్దతు పలకాలని కోరుతున్నారని, ఎన్నికల అనంతరం మాట్లాడిన సంభాషణలను వీడియో రూపంలో విడుదల చేసి నాయకులను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తారన్నారు. ఈ విషయంలో నాయకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి వజ్రాభాస్కరరెడ్డి మాట్లాడుతూ జగనన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం, పెనుకొండలో ఉషశ్రీచరణ్ ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో ముఖ్యమన్నారు. ఆ దిశగా పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, ముఖ్య నాయకులు వెంకటరత్నం, కన్వీనర్ బోయ నరసింహ, కన్వీనర్ నారాయణరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, ఉప సర్పంచ్ వేణు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మునిమడుగు శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రభు, నరసింహమూర్తి, రమాకాంతరెడ్డి, కొండలరాయుడు, జయశంకర రెడ్డి, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, తయూబ్, రఘునాథరెడ్డి, భాస్కర్‌నాయక్, రమణ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఓడీచెరువు: సున్నంపల్లి పంచాయతీ పెద్దగుట్లపల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం వారికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో పెద్దగుట్లపల్లికి చెందిన యర్రగుంట్ల లోకనాథరెడ్డి, మంజుల హరి, గంగాద్రి తదితరులు ఉన్నారు.

RDT సెట్‌కు
ప్రింటెడ్ మెటీరియల్‌తో
ప్రత్యేక కోచింగ్ 1-5-2024
క్లాసులు ప్రారంభం
శ్రీ చిన్మయి కోచింగ్ సెంటర్
Cell : 7013721155
C/o. సువర్ణ భారతి జూ॥ కాలేజ్, హిందూపురం
హాస్టల్ వసతి కలదు
10వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివి 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులందరూ అర్హులు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీకి ఓటేసి జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని పార్టీ సీనియర్ నాయకుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం బుక్కపట్నం మండలం మారాల పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బాలం రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, జేసీఎస్ చైర్మన్ చిన్న గంగిరెడ్డి, కిట్టయ్య, సోము మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రామమోహన్, నాయకుడు ఎస్‌బీసీ జగన్‌మోహన్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమణ, గ్రామ సచివాలయ కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, లింగమయ్య, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి అలంకరణలో రంగనాథుడు



అలంకరణలో సత్యనారాయణస్వామి

సోమందేపల్లి: మండలంలోని గుడిపల్లి గ్రామంలో సజ్జగంట రంగనాథస్వామి... సత్యనారాయణ స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం రాత్రి స్వామి వారికి ఉయ్యాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయం వద్ద గోపూజ చేపట్టారు. ఆదివారం పూల తేరుతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ధర్మకర్త రమాకాంత్‌రెడ్డి తెలిపారు.



వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఫ్యానుగుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: అక్కా, అన్నా ఫ్యానుగుర్తుకు ఓటేసి మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన తుమ్మల, బాటలోపల్లి, కొత్తపేట, సద్దలవాండ్లపల్లి, వెంకటనారాయణపల్లిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. 14 ఏళ్లు అవకాశమిచ్చినా చంద్రబాబు చేసిందేమీ లేదని, 5 ఏళ్ల పాలనలో ఇంతలా అభివృద్ధి చేశామని తెలిపారు. మరోసారి అవకాశమిస్తే రాష్ట్రంతో పాటుగా మన నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని సరఫరా చేయడానికి ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని అధికారంలోకి రాగానే పనులు పూర్తయి రైతులకు నీటి ఇబ్బందులు తొలగుతాయన్నారు. అంతేకాక ఇప్పుడు అందుతున్న అన్ని సంక్షేమ పథకాలను కొనసాగింపే కాకుండా మరింత పెంచుతున్నామని, పింఛను రూ 3,500, అమ్మఒడి రూ 17 వేలు, రైతు భరోసా రూ.16 వేలకు పెంచుతామన్నారు. కల్లిబొల్లి మాటలు చెప్పడానికి కూటమి నాయకులు ఇళ్ల వద్దకు వస్తే ఏం చేశారని నిలదీసి వెనక్కి పంపాలన్నారు. తప్పకుండా మీ అందరి ఆశీర్వాదం తమపై ఉండాలని మే 13 వ తేదీన మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ కవితా శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి భారతిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసమ్మ, ఎంపీటీసీ లక్ష్మీపతి, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, నాయకులు రంగారెడ్డి, మాధవరెడ్డి, అమరనాథరెడ్డి, ఖాసీంపీరా, సేవేనాయక్, శ్రీనివాస రెడ్డి, రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

SDGS కళాశాల
హిందూపురం
Ph : 08556-220316, 221547
NAAC Accredited, Affiliated to S.K. University - Anantapur.
హిందూపురంలో Autonomous (స్వయంప్రతిపత్తి) కి అర్హత గల మొట్టమొదటి ఏకైక కళాశాల, Autonomous కొరకు వెళ్ళుతున్న కళాశాల. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించండి.
First Time in Hindupur
→ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ Lab
→ ఇంటర్ విద్యార్థులకు CA-CPT కు ప్రత్యేక శిక్షణ.
→ యోగా సర్టిఫికేట్ కోర్సు
ఆంగ్ల భాషలో నైపుణ్యమును పెంచుకొని ఉద్యోగమును పొందడానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థ ద్వారా ఇంగ్లీష్ భాషా Communication lab ను జిల్లా నందు ప్రప్రథమంగా ఏర్పాటు చేస్తున్న కళాశాల.
ప్రప్రథమంగా BBA, B.Com., MBA విద్యార్థులకు Professional Qualified Chartered Accountants చే GST పై ప్రత్యేక శిక్షణ. ఏ విధమైన లాభాపేక్ష లేకుండా కేవలం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషిచేస్తున్న ఏకైక కళాశాల
గమనిక : పైన తెలిపిన కోర్సులకు ఎటువంటి Extra ఫీజును వసూలు చేయము. పూర్తిగా ఉచితము.
మా కళాశాల నందు వున్న కోర్సులు:
Inter Groups: MPC, BiPC, MEC, CEC,
P.G. Courses: MBA
B.Sc. Honours: Computer Science, Mathematics, Physics, Zoology
B.Com. Honours: Computer Application, Accounting
B.A. Honours: Economics, Political Science
BBA. Honours : Bachelor of Business Administration
సదా మీ సేవలో కమిటీ సభ్యులు :
శ్రీ రేవూర్ చంద్రమోహన్, B.A., ప్రెసిడెంట్
శ్రీ బైసాని రాంప్రసాద్, M.B.A., సెక్రెటరీ & కరస్పాండెంట్
శ్రీ దాసా వి. సురేష్, B.Com., LLB వైస్ ప్రెసిడెంట్
శ్రీ దాసా గంగాధర్, M.Com, జాయింట్ సెక్రెటరీ
శ్రీ కె.యస్. నంద కిషోర్, ట్రెజరర్
శ్రీ JSVS ప్రసాద్, M.Sc., B.Ed., M.Phil ఇంటర్ & డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్
డా॥ ఎ. నాగేంద్రకుమార్, M.A., M.B.A., Ph.D., MBA కాలేజ్ ప్రిన్సిపాల్

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220723, 9705346587, 9912220726

శ్రీధరన్న విజయం తథ్యం



లోచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొత్తచెరువు: ఎన్నికల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విజయం తథ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. లోచర్ల, గుంటిపల్లి, మామిళ్లకుంట క్రాస్‌లో శనివారం ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.4 నుంచి 5 లక్షల వరుకు లబ్ధి చేకూరిందన్నారు. మే13 జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, మండల పరిశీలకులు ఆవుటాల రమణారెడ్డి, పెడబల్లి రమణారెడ్డి, జెడ్పీటీసీ భర్త మటన్ శంకర్, సర్పంచ్ నారాయణ స్వామి, మాజీ సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, లింగమయ్య, రాజారెడ్డి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి సూరి,డాబా శ్రీనివాసులరెడ్డి, గుంటిపల్లి వెంకటేష్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.